# సదస్సు

## "తెలుగుభాషా మాధుర్యం" అను అంశంపై

కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగము ఆద్వర్యంలో ది.29-08-2022 సోమవారం "**తెలుగుభాషా మాధుర్యం**" అను అంశంపై సదస్సు నిర్వహించాము.ఈ సదస్సుకి ప్రముఖ సాహితీవేత్త **వలివేటి వెంకట శివరామకృష్ణమూర్తి** గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ భాషల్లో తెలుగు భాషలో అనేక ప్రత్యేకతలున్నాయని, తెలుగు భాషా మాధుర్యం అపూర్వమని పలువురు పరిశోధకులు నిరూపించారన్నారు. దేశభాషలందు తెలుగులెస్స అని శ్రీకృష్ణదేవరాయులు కీర్తించి ప్రపంచానికి ఆ భాషలోని మాధుర్యాన్ని వివరించారు.

పద్యం, కవిత్వం, నాటకం వంటి విభిన్న అంశాలు భాషలోని వైవిద్యాన్ని తెలియజేస్తాయని, ప్రధానంగా ప్రపంచంలో ఏ భాషలోనూ లేని పద్యం,శతకం ఒక్క తెలుగుకు మాత్రమే సొంతమన్నారు. మాతృభాషలో పట్టు సాధించినప్పుడే వారి జీవితాల్లోనూ చక్కని మనుగడను కొనసాగిస్తారన్నారు. విద్యార్థులు ఆదిశగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలన్నారు.

సభకు అధ్యక్షత వహించిన కళాశాల **ఇన్చార్జి ప్రిన్సిపాల్ పీ.ఎల్.రమేష్** గారు మాట్లాడుతూ తెలుగు భాషా మాధుర్యం అపూర్వమన్నారు.ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషని మరవకూడదని, తెలుగు వెలుగుకు అందరూ కృషి చేయాలని, తెలుగు భాషలో ఉన్న వివిధ యాసలు, మాండలికాలు మరేభాషలో అంతగా కనిపించావన్నారు.

కార్యక్రమంలో **వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు**, **విభాగాధిపతి శివయ్య నాయక్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జేవీ చలపతిరావు** పాల్గొన్నారు.

# <u>చిత్రమాలికలు</u>




**ప్రసంగికులు  ప్రముఖ సాహితీవేత్త వలివేటి వెంకట శివరామకృష్ణమూర్తి గారు**




**సభాధ్యక్షులు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్ గారు**




**విద్యార్థులు**




**విద్యార్థి స్పందన**




అతిథి సత్కారం

# Newspaper Clippings

epaper.eenadu.net

## తెలుగు భాష మాధుర్యం అమోఘం

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రపంచంలో తెలుగు భాష మాధుర్యం అమోఘమని ప్రముఖ సాహితీవేత్త వలివేటి వెంకటశివరామకృష్ణమూర్తి అన్నారు. కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగుభాష మాధుర్యం అనే అంశంపై సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ భాషల్లో తెలుగు భాషకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయని పలువురు పరిశోధకులు నిరూపించినట్లు పేర్కొన్నారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పీఎల్. రమేష్, తెలుగు విభాగం సీనియర్ అధ్యాపకుడు జేవీ. చలపతిరావు, వైస్ ప్రిన్సిపల్ ఎం. వెంకటేశ్వరరావు, తెలుగు విభాగాధిపతి శివయ్యనాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖ సాహితీవేత్త వెంకటశివరామకృష్ణమూర్తి

### భావ వ్యక్తీకరణలో

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భావ వ్యక్తీకరణలో మాతృభాషకే అగ్రస్థానం అని ప్రముఖ రచయిత్రి కావూరి సత్యవతి అన్నారు. సోమవారం తెలుగు సాహితీవేత్త గిడుగు వెంకట రామమూర్తి జయంతిని

Date : 30/08/2022 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI NTR ) PageNo : 06

## తెలుగు భాషా మాధుర్యం అమోఘం



విజయవాడ పశ్చిమ అగస్టు 29 : -(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రపంచంలో తెలుగు భాషా మాధుర్యం అమోఘమని ప్రముఖ సాహితీవేత్త వలివేటి వెంకటశివరామకృష్ణమూర్తి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం అధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని 'తెలుగు భాషా మాధుర్యం' అంశంపై సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వలివేటి వెంకటశివరామకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రపంచ భాషల్లో తెలుగు భాషలో అనేక ప్రత్యేకతలున్నాయని పలువురు పరిశోధకులు నిరూపించారన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయులు కీర్తించి ప్రపంచానికి అ భాషలోని మాధుర్యాన్ని వివరించారన్నారు. పద్యం, కవిత్వం, నాటకం వంటి విభిన్న అంశాలు భాషలోని వైవిధ్యాన్ని తెలియజేస్తాయన్నారు. ప్రధానంగా ప్రపంచంలో ఏ భాషలోనూ లేని పద్యం ఒక్క తెలుగుకు మాత్రమే సొంతమన్నారు. మాతృభాషలో పట్టు సాధించినప్పుడే వారి జీవితాల్లోనూ చక్కని మనుగడను కొనసాగిస్తారన్నారు. విద్యార్థులు అ దిశగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ మాట్లాడుతూ తెలుగు భాషా మాధుర్యం అపూర్వమన్నారు. తెలుగు భాషలో ఉన్న వివిధ యాసలు, మాండలికాలు మరేభాషలో అంతగా కనిపించావన్నారు. సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జేవీ చలపతిరావు మాట్లాడుతూ తెలుగు వెలుగుకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, విభాగాధిపతి శివయ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.



ABN ఆంధ్రజ్యోతి

## తెలుగు భాషకు అనేక ప్రత్యేకతలు : వలివేటి



ప్రసంగిస్తున్న శివరామకృష్ణమూర్తి

వన్‌టౌన్, ఆగస్టు 29 : ప్రపంచ భాషల్లోకెల్లా తెలుగు భాషకు అనేక ప్రత్యేకతలున్నాయని సాహితీవేత్త వలివేటి వెంకటశివరామకృష్ణమూర్తి అన్నారు. కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో సోమవారం తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాష మాధుర్యంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు భాషపై చేసిన పరిశోధనల్లో అనేక మంది పలు ఆసక్తికరమైన అంశాలను, ప్రత్యేకతలను పేర్కొన్నారన్నారు. శ్రీకృష్ణ దేవరాయలు తెలుగు లెస్స అంటూ కీర్తించారని గుర్తు చేశారు. విద్యార్థులు మాతృభాషలో పట్టు సాధించాలన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీఎల్ రమేష్ మాట్లాడుతూ యాసలు, ప్రాసలు భాషలోని వైవిధ్యాన్ని తెలియజేస్తాయన్నారు. సీనియర్ అధ్యాపకులు జేవీ చలపతి రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు విభాగాధిపతి శివయ్యనాయక్ పాల్గొన్నారు.

### సుందర సరళ భాష తెలుగు

సుందర, సరళ భాష తెలుగు గొప్పదనం గురించి ఎంతైనా చెప్పవచ్చనని రచయిత్రి కావూరి సత్యవతి అన్నారు. విద్యాధరపురంలోని దళవాయి సుబ్బరామయ్య నగరపాలక సంస్థ హైస్కూల్‌లో రమ్యభారతీ సాహితీ వేదిక ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గిడుగు రామ్మూర్తి 159వ జయంతి, తెలుగు భాషా దినోత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు మన మాతృభాష కావడం గర్వకారణమన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాషా పితామహుడని, ఆయన సేవలను కొనియాడారు. పద్యం, అవధానం పట్ల అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Date : 30/08/2022 EditionName : NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN) PageNo : 14